జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 14-2-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 592 పేజీలు: 4 వెల : రూ.7





# నేత్రోత్సవం.. రథోత్సవం

* మందస పురవీధుల్లో ఊరేగిన వాసుదేవ పెరుమాళ్ * హారతులిచ్చిన పట్టణవాసులు * భక్తి శ్రద్ధలతో స్వామి వారి చక్రతీర్థం * భక్తజనసంద్రమైన మందస * ఆకట్టుకున్న కోలాటం, నృత్యాలు * గోవిందా.. వాసుదేవా.. శ్రీమన్నారాయణ నామస్మరణతో మార్మోగిన మందస

**మందస, ఫిబ్రవరి 13(వార్త):** భక్తులు తన్మయత్వంతో వెంటరాగా, శ్రీవాసుదేవపెరుమాళ్ స్వామి మందస పురవీధుల్లో శుక్రవారం ఊరేగారు. వేదపండితుల గోవిందా.. వాసుదేవా.. శ్రీమన్నారాయణ అంటూ స్వామి నామస్మరణలు.. భక్తుల ఆనందనృత్యం.. కలబోసి స్వామి రథోత్సవం కనులపండువగా జరిగింది. అడుగడుగునా మహిళలు స్వామి వారికి పసుపు, టెంకాయ, బూడిదగుమ్మడి, హారతులతో నీరాజనాలను పలికారు. దారి పొడవునా ప్రతీ ఇంటి ముందు ముగ్గులు వేసి, స్వామిని ఆహ్వానించారు. మహిళల కోలాటం.. యువకుల నాట్యం.. వేద పండితుల ఆనందతాండవం.. మంగళవాయిద్యాలు.. మధ్య శ్రీదేవి, భూదేవి సమేత స్వామి తిరువీధుల్లో ఊరేగారు. త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి భక్తులు సమర్పించిన టెంకాయలు, పూజాసామాగ్రి అందుకుని స్వామికి సమర్పించారు. మహిళలు, యువకులు రంగులను చల్లుతూ ఆనందోత్సహాల మధ్య రథోత్సవాన్ని జరిపారు. కాగా, యాగశాలలో వేదపండితులు హోమాన్ని నిర్వహించారు.

### వైభవంగా స్వామి వారి స్వామి చక్రతీర్థం, అవభృథస్నానం

శ్రీవాసుదేవపెరుమాళుని స్వామి చక్రతీర్థం, అవభృథస్నానం కనులపండువగా భక్తజన సందోహం మధ్య జరిగింది. ఆలయం పక్కనే ఉన్న గోపాలసాగరం ఒడ్డున స్వామికి చక్రతీర్థం పూజలుకావించారు. అనంతరం సాగరంలో త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛారణల మధ్య అవభృథస్నానం జరిగింది.

### పొన్నచెట్టు వాహనంపై వాసుదేవుడు

బ్రహ్మోత్సవం.. బ్రహ్మోత్సవం.. బ్రహ్మండనాయకుని బ్రహ్మోత్సం... అంగరంగ వైభవంగా సాగుతోంది. మందస పట్టణంలో వేంచేసిన శ్రీవాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకుని తరిస్తున్నారు. గురువారం పొన్నచెట్టు వాహనసేవ, శ్రీవాసుదేవ (శ్రీకృష్ణ) పూజ, తెప్పోత్సవం, అశ్వవాహనసేవ, దోపిడి ఉత్సవం కనులపండువగా జరిగాయి. త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని నిర్వాహకులు అందజేశారు.

### శ్రీమన్నారాయణుడు సర్వంతర్యామి: త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

శ్రీమన్నారాయణుడు సర్వంతర్యామి.. భగవంతుడే లోకపాలకుడు.. సర్వలోక ప్రయోజనకారి అని త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. శ్రీవాసుదేవ పెరుమాళ్ ఆలయ ఆవరణలో ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడుతూ స్వామిని పూజిస్తే సర్వ పాపాలు హరిస్తాయన్నారు. భగవంతుని సేవలో భక్తులు తరించాలని భగవంతునికి నిర్ణీత రూపం లేదని, వాక్కు, మనస్సునకు అందని అతీతుడని అభివర్ణించారు.

### తెప్పోత్సవానికి భక్తుల తాకిడి

శ్రీవాసుదేవుని తెప్పోత్సవం ప్రతీఏటా బ్రహ్మోత్సవాల్లో గోపాలసాగరంలో జరుగుతుంది. స్వామి వారికి పొన్నపూలు, తులసీ అంటే ఎంతో ఇష్టమని వేద పండితులు చెప్పారు. దీంతో స్వామివారు పొన్నచెట్టు వాహనరూఢుడై ఉభయ దేవేరులతో తెప్పలో జలవిహారం చేశాడు. అంతకుముందు గోపాలసాగరం ఒడ్డున ప్రత్యేక పూజలు చేశారు. త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు, వెడపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మా చార్యులు, సచ్ఛిదానందపాడి, అనిల్ కుమార్ స్వామి, అర్చకులు, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన పండితులు తదితరులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమాలు జరిగాయి. ద్వాదశారాధన, శ్రీపుష్పయాగం జరిగే సమయంలో దాతలకు మంగళాశాసనాలను వేదపండితులు అందజేశారు. శ్రీవాసుదేవుని బ్రహ్మోత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పోటెత్తారు.











## మహాశివరాత్రి వేడుకలకు..
# శ్రీముఖలింగం సిద్ధం

* తెల్లవారుజామున 3 గంటల నుంచే శ్రీముఖలింగేశ్వరుడి దర్శనాలు * ఏర్పాట్లు పరిశీలించిన ఐజీ, ఎస్పీ

**జలుమూరు, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 15 నుండి 18 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే 18 స్వామి వారి చక్రతీర్థ స్థానఘట్టాన్ని వంశధార నదీతీరంలో జరగనుంది. దేవస్థానం అధికారులు, పోలీసు, తదితర శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి రోజున తెల్లవారుజామున 2 గంటలకు సుప్రభాత సేవ నిర్వహించి, ఉదయం 3 గంటల నుంచే స్వామివారి దర్శనాన్ని భక్తులకు కల్పిస్తారు. అదే రోజు సాయంత్రం 7 గంటలకు శిఖర దీపోత్సవం, రాత్రి 10 గంటలకు లింగోద్భవ మహోత్సవం ఉంటుంది. అర్ధరాత్రి 12 గంటలకు తిరువీధి కార్యక్రమం జరుగుతుంది. 18న స్వామి వారి చక్రతీర్థ స్నాన ఘట్టం అశేష భక్తుల నడుమ నిర్వహిస్తారు. విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి శ్రీముఖలింగంలో ఏర్పాట్లు పరిశీలించారు. క్యూలైన్లు, బారికేడ్లు, ట్రాఫిక్ తదితర అంశాలపై చర్చించారు. ట్రైనీ కలెక్టర్ ప్రత్యూష శ్రీముఖలింగంలో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## పరీక్షల నిర్వహణకు
# సర్వం సిద్ధం

* కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* సీఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జేసీ

## ఘనంగా భారత కోకిల సరోజినీనాయుడు జయంతి



**నరసన్నపేట, ఫిబ్రవరి 13(వార్త):** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత తొలి మహిళా గవర్నర్, 'భారత కోకిల'గా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, సరోజినీ నాయుడు స్వాతంత్ర సమరయోధురాలిగా దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచిన ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 40 లక్షలతో భోగాబనికి సీసీ రహదారి



**కంచిలి, ఫిబ్రవరి 13(వార్త):** భోగాబని గ్రామంలో రూ.40 లక్షల నిధులతో సిమెంట్ రహదారి నిర్మాణానికి మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎంతోకాలంగా సిసి రహదారి నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న ఆ గ్రామస్తుల కళ ఎట్టకేలకు నెరవేరడంతో గ్రామస్తులు ఎంతగానో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మండలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అశోక్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చంనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురయ్య, కిషోర్, వెంకట్రావు, లక్ష్మీనారాయణ, రామారావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులహ్వానం




**మందస, ఫిబ్రవరి 12(వార్త):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో 5వ తరగతి నుంచి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి తెలిపారు. మందస మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామం సమీపంలో గల డాక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, అర్హులైన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ నెల 19వరకు వెబ్‌సైట్ http://apgpcet.apcfss.inలో దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్ సైట్ అందుబాటులో ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 9704550012, 7993757334, 9703392919, 9542377972 అనే ఫోన్ నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి సూచించారు. ఆసక్తి గల విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## బ్రహ్మోత్సవాల్లో శ్రీనివాస్‌కు సన్మానం



**మందస, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీచక్రపెరుమాళ్ భక్తిరంజని నడిపిస్తున్న శ్రీనివాస్ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి సన్నిధిలో సంగీత విభావరి నిర్వహించారు. భక్తులకు ఆకట్టుకునే సంకీర్తనలను శ్రీనివాస్ ఆలపించారు. ఆయనకు తోడుగా కీబోర్డు పై బి.హేమంత్ కుమార్, మృదంగాన్ని ఎల్.రాంబాబు, తబలా బి.నిత్యానంద్ రాగ, తాళ, భావ యుక్తంగా సహకారం అందించారు. దీంతో శ్రీవాసుదేవుని ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు, అర్చకులతో పాటు శానాపతి కిషోర్ కుమార్, దేవరశెట్టి మార్కండేయులు, జల్లు కాళీచరణ్, మాదిన వెంకటరమణ, కరతల తిరుపతిరావు(నారాయణరావు) తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అమలయ్యేలా చూడండి



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 13(వార్త):** మెళియాపుట్టిలో నున్న ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన విషయంలో గానీ, ఆహార, వసతి తదితర మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేలా సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. శుక్రవారం ఆయన మండల విద్యాశాఖ అధికారి దేవేంద్ర రావు, కార్యదర్శి కిశోర్‌తో పాటు ఏకలవ్య పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యాబోధన తదితర వాటిని పరిశీలిస్తు తరగతి గదులలోని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థుల కొరకు తయారుచేసిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందిస్తూనే వారితోపాటు సహపంక్తి భోజనాన్ని సైతం చేశారు.పాఠశాలకు సంబంధించి నిర్మాణం జరుగుతున్న ప్రహరీ గోడను, కిచెన్ షెడ్, డ్రింకింగ్ వాటర్ సప్లై సిస్టము, మరుగుదొడ్ల సౌకర్యాలు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్శనలో ఎంపీడీవో తోపాటు మండల విద్యాశాఖ అధికారి దేవేందర్ రావు, స్థానిక కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## పకడ్బందీగా మహాశివరాత్రి ఏర్పాట్లు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 (వార్త):** "మహా శివరాత్రి" సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి క్యూ లైన్లు, నీటి సౌకర్యాలు, సిసి కెమెరా, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని, తహసీల్దార్ వెంకటరావు కోరారు. పోలీసు సిబ్బందితో కలిసి ఆలయాలను తనిఖీ చేయడం ద్వారా ప్రైవేట్, ఎండోమెంట్ ఆలయాల ట్రస్టీలు ఈఓలకు కొన్ని సూచనలు జారీ చేశారు. ఆలయాల వద్ద నిఘా ఉంచడానికి వీఆర్‌ఓలు ఈ నెల 15న విధులకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.



# సామంతుల కళ్లల్లో ఆనందం నింపిన శ్యాం

### * ఆయన పోరాటంతోనే
### చిల్లుపుట్టుగ బాధితులకు పరిహారం

**సోంపేట, ఫిబ్రవరి 13(వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నాయకులకు కొదవ లేనప్పటికీ ప్రజల కోసం అంకిత బద్దంగా పోరాడిన వారు మాత్రం ఒకరిద్దరు మాత్రమే. వారిలో ఇచ్ఛాపురం వైసిపి ప్రస్తుత సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి ఒకరు అంటే అతిశయోక్తి కాదు... రాజకీయంగా పదవులు సొంతం చేసుకొని ఎదుగుదల కోసం మెహర్బానీ చేసే నేతలు అధికమైన నేటి పరిస్థితుల్లో ప్రజల కష్ట సుఖాల్లో నేను సైతం అంటూ చివరి వరకు నిలబడిన నాయకుడు మాత్రం శ్యాం ప్రసాద్ రెడ్డి మాత్రమే. గత ఏడాది మే నెలలో కంచిలి మండలం చిల్లు పుట్టుక గ్రామంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనతో యావత్ ఉద్దానం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చిల్లు పుట్టుక గ్రామంలో ఇద్దరు పిల్లలతో పాటు మొత్తం ముగ్గురు వ్యక్తులు నిలువు నా ప్రాణాలు కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే. బాధిత కుటుంబాలతో పాటు గ్రామమంతా కన్నీరు మున్నీరవుతున్న వేళ పలు రాజకీయ పార్టీలకు చెందిన ఎంతోమంది గ్రామానికి వచ్చి వెళ్లారు. వారిలో శ్యాంప్రసాద్ రెడ్డి మాత్రం అత్తడుగున వున్న సమాంత్య సామాజిక వర్గ బాధితులకు చివరిదాకా అండగా నిలిచారు. తక్షణ సహాయంగా కొంత నగదును తాను స్వయంగా అందించి బాధితులకు కొండంత అండగా నిలిచారు. పది మాటలు చెప్పడం కంటే ఒక సహాయం






చేయడం ఎంతో మేలు అన్న సూత్రాన్ని అనుసరించి శ్యాంప్రసాద్ చేసిన సహాయంతో పాటు వారి పక్షాన చివరి వరకు పోరాడి ముగ్గురు బాధితులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు చొప్పున మొత్తం 15 లక్షల రూపాయలు మంజూరు అయ్యేంతవరకు శ్యాంప్రసాద్ పట్టువదలని విక్రమార్కుడిలా తన ప్రయత్నాలు కొనసాగించారు. నాయకుడు అన్న పదానికి శ్యామ్ నిజమైన అర్థాన్ని చూపించారు. ప్రజలు సైతం ఇటువంటి నాయకుడు అవసరాన్ని గుర్తించారు. యాదృచ్ఛికంగా వైసీపీలో జరిగిన పరిణామాలతో పార్టీ అధిష్టానం సైతం ఎంతోమంది నేతలు సమన్వయకర్త పదవికి పోటీ పడినప్పటికీ వైయస్ జగన్ మాత్రం శ్యాం ప్రసాద్ రెడ్డికి ఆశీస్సులు అందించడం గమనార్హం. ఈ పరిస్థితి ఇలా ఉంచితే సంఘటన జరిగిన నాటి నుంచి పరిహారం మంజూరయ్యేంత వరకు ఏపీ ఈపీడీసీఎల్ అధికారులతో పాటు విశాఖపట్నంలో గల విద్యుత్ శాఖ సీఎం డి తో పలుమార్లు కలిసి అవసరమైన డాక్యుమెంట్లన్నీ సమర్పించి తనదైన రీతిలో ప్రయత్నాలు చేపట్టారు. పరిహారం మంజూరు ఆలస్యం అవుతున్న పరిస్థితుల్లో మీడియా ముందుకు వచ్చి తన ఆవేదనను వెళ్ళగక్కారు. రెక్కడితే గాని డొక్కాడని నిరుపేద సామంతుల పక్షాన విజయం సాధించేంతవరకు అలుపెరుగని పోరాటం చేశారు. ఆయన కృషి ఫలితంతో నిధులు మంజూరయ్యాయని పార్టీ కార్యకర్తలతో పాటు పలు గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నత విద్య.. ఉత్తమ భావాలు..

శ్యాం ప్రసాద్ రెడ్డి ఉన్నత చదువులు చదివి ఒక ప్రైవేటు కంపెనీలో ఉన్నతమైన హోదాలో పని చేశారు. ప్రజాసేవ చేయాలన్న తలంపుతో జగన్ ఆశీస్సులతో వైసీపీలో చేరారు. చక్కనైన వాగ్దాటి, బాధ్యత పట్ల చిత్తశుద్ధి, ప్రజల కోసం పాటుపడే పటిమ ఆయనలో గుర్తించి వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రస్థాయిలో ఆయనకు ఒక మంచి కార్పోరేషన్ చైర్మన్ గా నియమించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఒకవైపు పార్టీ బాధ్యతలు మరోవైపు ప్రజా సమస్యలు ఇంకోవైపు పార్టీ నిర్మాణంలో తలమునకలై అధిష్టానం దృష్టిలో ఆకర్షితుడయ్యారు. ఇదే ఆయనకు నియోజకవర్గ ఇన్చార్జ్ పదవికి కొలమానంగా నిలిచింది. ఇంకా ఎన్నెన్నో ఆలోచనలు ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పం ప్రజల కోసం ప్రతి నిమిషం పాటు పడాలన్న ఉన్నత భావాలు గల శ్యాం ప్రసాద్ రెడ్డి ముమ్ముందు మరిన్ని విజయాలు సాధిస్తారని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద సామంతుల కళ్ళల్లో పరిహారం మంజూరుతో ఎంతో ఆనందం చూడడం గర్వంగా ఉందని అన్నారు. ఇదే పంథ కొనసాగిస్తూ నియోజకవర్గం ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని పేర్కొన్నారు.



EPCOR-01003(78)/232/2025-OPERATION-1-COR 1/968050/2026

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
Eastern Power Distribution Company of Andhra Pradesh Limited.
(A Govt. Of A.P Enterprise & An ISO 9001:2015 & ISO 27001:2013 Certified Company) CIN:U40109AP2000SGC034117

**U.O. Note to the Chief General Manager/ Finance /APEPDCL:**

Sub: APEPDCL - VSP - O&CS - 1No. Compensation proposal sanctioned towards Non Departmental Fatal Accident to 3Nos.Human - Relevant Documents for payment of Ex-gratia to the legal heir of the deceased - Transmitted - Reg.

*****

The relevant documents (Hand Receipt, Bill Claim Form, Bank Pass Book and Sanction copy) relating to the following Compensation proposal sanctioned towards Non Departmental Fatal Accident to 3 Nos. Human are here with transmitted for arranging of Ex-gratia to the legal heirs of the deceased:

| Sl.No. | Name of the Circle | Date & Time of Accident | Name of the Deceased | Name of the claimant | Amount | Sanction No.& details |
|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 26.05.2025 & 06:00 Hrs | Non-dept./Fatal Sri Nolia Krishna aged of 4 Years, S/O Sri Nolia Jogabandu | Smt.Noliya Jagabandhu (Father of the deceased) | Rs. 15,00,000/- (@ Rs.5,00,000/- each) | Item No:242/25-26 D.No:I/968049 Dt:07.02.2026 |
| | | | Kum B.Nandini aged of 12 years, D/O B.Deenabandu | Sri.Bandapalli Deenabandu (Father of the deceased) | | |
| | | | Sri Chilla Eswararao , S/O Chilla Madhav | Sri. Chillo Moddu (Father of the deceased) | | |

Encl: As above

//Digitally Signed//
Chief General Manager/O&CS
APEPDCL::Visakhapatnam

To
The Chief General Manager/ Finance /APEPDCL/Visakhapatnam

U.O.Note No.CGM/O&CS/EPDCL/GM/OP-2/EE/O&M-3/DEE/O&M-3/D.No. I/968050 /26, Dt:10.02.2026

Digitally signed by
VIPPARTI VIJAYA LALITHA
Date: 07-02-2026
13:23:44

## శ్రీముఖలింగంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ



**జలుమూరు, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను విశాఖ రేంజ్ ఐజి గోపీనాథ్ జెట్టి అకస్మాత్తుగా పరిశీలించారు. శుక్రవారం శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానంకు చేరుకున్న ఐజి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై స్థానిక పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశమున్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని, పహారా బృందాలను పెంచాలని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఎనలేని సేవలందిస్తున్న ఏపీటీఎఫ్

**మందస, ఫిబ్రవరి 12(వార్త):** ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ మందస



శాఖ ఎనలేని సేవలు అందిస్తోందని, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ టీఎఫ్ మందస శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు బమ్మిడి బైరాగి, బత్తిని రామారావు అన్నారు. ఏపీటీఎఫ్ మందస శాఖ ఐటీ విభాగం సభ్యులైన జి.భీమారావు, డి.చంద్రశేఖర్, కె.జగదీశ్వరరావు, సుశాంత్ కుమార్ రౌలో, బి.మురళీమోహన్, పి.తాతారావు, డి.మన్మధ, డి.రామారావు, ఆర్.లక్ష్మణరావు, పి.పూర్ణచంద్రరావుల సహకారంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుతం 160 మందికి పైగా ఉపాధ్యాయుల ఇన కమ్ టాక్స్ పూర్తి ఉచితంగా తయారు చేసి, ఆయా ఉపాధ్యాయులకు అందించడం జరిగిందని, అలాగే మండలంలోని లొహరిబంద, బహడపల్లి, కొత్తపల్లి, సొండిపూడి, బిఎస్ పురం, సిరిపురం, కృష్ణాపురం, మందస, జిఆర్పురం ఉన్నత పాఠశాలలు, పట్టులోగాం, చీపి, బుడంబో ఆశ్రమ పాఠశాలలు, ఎంఈఓ మండల పరిధి ఉపాధ్యాయుల 2025-26 ఆర్థిక సంవత్సరానికి మూడు క్వార్టర్ల టీడీఎస్ రిటర్న్ పూర్తి ఉచితంగా ఫైల్ చేశామని, మందస మండలంలోని 18మంది వరకు రిటైర్డ్, డెత్ బెనిఫిట్స్ ఫైల్స్ పూర్తి ఉచితంగా తయారు చేసి లబ్దిదారులకు అందించామన్నారు. కార్యక్రమాల్లో భాగంగా రాబోయే ఏప్రిల్ 30న రిటైర్ అవ్వబోతున్న సొండిపూడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుగత సుందర్ సాల్మన్ పెన్షన్ బెనిఫిట్స్ ఫైల్ ను కూడా తయారు చేసి అందజేయడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వేణుగోపాలరావు, ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ నగిరి కరుణాకర్, ఏపీటీఎఫ్ సభ్యులు ఎం.లక్ష్మణరావు, ఎం.చిత్రసేను, ఎ.అప్పారావు, ఎం.దామోదరం, జి.సూర్యనారాయణ, జి.చిన్నికృష్ణ, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత హాస్టల్‌లో విద్యార్థులకు అవస్థలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** శాంతినగర్ కాలనీలోని సమీకృత హాస్టల్ నందు గత కొన్ని నెలలుగా మురుగునీరు నిలిచిపోయి విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక పోవడంతో మురుకునీరు అంతా హాస్టల ఆవరణలోనే నిల్వ ఉండి పోయిందని, దీంతో ఈ ప్రాంతంలో విపరీతమైన దుర్వాసన రావడమే కాకుండా దోమలు కూడా విపరీతంగా చేరుతున్నాయని, ఈ అపరిశుభ్ర వాతావరణంలో చదువుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని , డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సుమారుగా 800 మంది విద్యార్థులు ఉంటున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి 250 మంది, గిరిజన సంక్షేమ శాఖ నుంచి, పోస్టుమెట్రిక్ హాస్టల్ నందు 250 మంది, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుంచి 150 మంది, అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టల్ నందు 150 మంది విద్యార్థులు ఉంటు న్నారు. ఇప్పటికే ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి



తీసుకెళ్లినా పరి స్థితిలో మార్పు లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యా ర్థులు విన్నవిస్తున్నారు.

## రహదారులపై పార్కింగ్ చేయవద్దు




**నరసన్నపేట, ఫిబ్రవరి 13(వార్త):** నరసన్నపేటలో రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయవద్దని ఏఎస్ఐ బొడ్డేపల్లి తులసి నాయుడు హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం కాలేజీ రోడ్డులో మైకుతో అనౌన్స్మెంట్ నిర్వహిస్తూ, దుకాణాల ముందు వాహనాలు నిలిపి వేయరాదని సూచించారు. వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాల్లోనే ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## జలుమూరు పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓలు



**జలుమూరు, ఫిబ్రవరి 13(వార్త):** జలుమూరు మండలంలోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులు మాధవరావు, ప్రసాదరావులు శుక్రవారం సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వాసుదేవపురం, కిందివానిపేట పాఠశాలల్లో విద్యా కార్యక్రమాల అమలు విధానాన్ని సమీక్షించారు. సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి, వారి వర్క్‌బుక్స్‌ను పరిశీలించారు. బోధన విధానం, హాజరు శాతం, విద్యార్థుల ప్రగతి వంటి అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు సమయానికి, సక్రమంగా అందజేయాలని అధికారులు సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, తరగతి గదులను శుభ్రంగా నిర్వహించడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం అవసరమని అధికారులు పేర్కొన్నారు.

## వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత ఉష,పద్మిని ,ఛాయ సమేత సూర్యనారాయణ స్వామి వారికి శుక్రవారం కళ్యాణం జరిపారు. ఉదయం 8గంటలకు మాఘ బహుళ ఏకాదశి పురస్కరించుకొని స్వామి వారికి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రసాద్ తెలిపారు. ఆలయ అర్చకులు సందీప్‌శర్మ, వేద పండితులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 'మన ఊరి బడిని కాపాడుకుందాం'

**నరసన్నపేట, ఫిబ్రవరి 13(వార్త):** నరసన్నపేట పరిధిలోని నారాయణ వలస గ్రామంలో విద్యాశాఖ ఆదేశాల మేరకు 'మన ఊరి బడిని కాపాడుకుందాం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు హెచ్ఎంటీ సుధీర్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం పాఠశాలలో 29 మంది విద్యార్థులు చదువుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరానికి ఆ సంఖ్యను 75 మందికి పెంచే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామస్థుల సహకారంతో విద్యార్థుల చేరికలను గణనీయంగా పెంచగలమనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# వంశధార నిర్వాసితుల కన్నీటికి కారణం చంద్రబాబే

**- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

**కొత్తూరు, ఫిబ్రవరి 13(వార్త):** వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన భారీ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే, నేడు అసెంబ్లీ సాక్షిగా కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీలో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం శోచనీయమని ఆమె పేర్కొన్నారు. 2014 నుండి 2019 వరకు సాగిన చంద్రబాబు నాయుడు పాలనలో వంశధార నిర్వాసితుల కోసం కేటాయించిన సుమారు రూ. 436 కోట్లలో భారీ అక్రమాలు జరిగాయని రెడ్డి శాంతి ఆరోపించారు. అర్హులైన యువతకు అన్యాయం చేస్తూ, టీడీపీ నాయకులు తమ అనుచరులకు ప్యాకేజీలు దోచిపెట్టారని విమర్శించారు. నష్టపరిహారం చెల్లింపుల్లో పారదర్శకత లోపించిందని, పచ్చ చొక్కాల నాయకులు క్షేత్రస్థాయిలో అక్రమాలకు పాల్పడి నిర్వాసితుల కడుపు కొట్టారని మండిపడ్డారు. నాడు న్యాయం కోసం పోరాడిన నిర్వాసితులపై కేసులు పెట్టిన చరిత్ర టీడీపీదని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించిందని రెడ్డి శాంతి వివరించారు. నిర్వాసితుల కష్టాలను గుర్తించి రూ. 216.71 కోట్ల అదనపు పరిహారాన్ని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావులేకుండా, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నిధులు చేరేలా 'డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్' విధానాన్ని అమలు చేశామని తెలిపారు. కేవలం 164 మందికి మాత్రమే సాంకేతిక కారణాలు మరియు ఎన్నికల కోడ్ వల్ల పరిహారం అందాల్సి ఉందని, అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుందని స్పష్టం చేశారు.

### రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు....!

ప్రస్తుత అసెంబ్లీ వేదికగా స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని ఆమె కొట్టిపారేశారు. జగనన్న ప్రభుత్వం అందించిన సాయం పట్ల నిర్వాసితులు సంతృప్తిగా ఉన్నారని, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలను ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని రెడ్డి శాంతి హితవు పలికారు.



## విద్యార్థుల సంఖ్య పెంచాలి



**జలుమూరు, ఫిబ్రవరి 13(వార్త):** కెల్లివానిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా చర్యలు చేపట్టాలని మండల విద్యా అధికారి ఎంఈఓ ఎంఎస్ ఆర్వీ ప్రసాద్ రావు సూచించారు. శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి విద్యా పరిస్థితులను సమీక్షించారు. ప్రస్తుతం పాఠశాలలో కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్య తగ్గడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఉషారాణితో మాట్లాడిన ఎంఈఓ, గ్రామస్థుల భాగస్వామ్యంతో 'మన ఊరి బడిని కాపాడుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచి, తల్లిదండ్రులను చైతన్యపరచడం ద్వారా వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచాలని పేర్కొన్నారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి




**జి.సిగడాం, ఫిబ్రవరి13(వార్త):** పెంట గ్రామ గ్రామసచివాల యకేంద్రాన్ని ఎంపీడీవో జి. రామకృష్ణారావు శుక్రవారం సందర్శించారు.స్థానిక సమస్యలపై ఆరా తీశారు.సచివాలయం రోజువారి తలెత్తే గ్రామస్థాయి సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కార్యలయ సిబ్బందికి సూచించారు.సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని ప్రతి సమస్యకు, ప్రజలకు జవాబుదారి తనంగా ఉండి పనిచేయాలన్నారు. అనంతరం యునీఫైడ్ ప్యామిలీ సర్వే , ఇంటి పన్ను వసూళ్లపై అరా తీసారు. ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత సమయానిని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. వారితో పాటు విర్వో భూపతి నర్సింగరావు, పంచాయి కార్యదర్శి ఎ.దుర్గారావు, సురేష్, నాయకలు మక్క నారాయణరావు,మీసాల సంతు బాబు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## గర్భిణులకు పోషకాహారం పంపిణీ



**జి.సిగడాం, ఫిబ్రవరి13(వార్త):** జి.సిగడాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్భిణీలకు శుక్రవారం పోషక ఆహారం పంపిణీ చేసిన బీజేపీ మండల అధ్యక్షుడు పైల విష్ణు మూర్తి, ఎఎంసీ ఉపాధ్యక్షులు బురాడ వెంకటరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరంగా ఉండాలంటే పోషణకు సంబంధించిన అన్ని రకాల ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ కు సంబంధించిన ఫుడ్డు ప్రతి ఒక్కరు తీసుకోవాలని గర్భిణీ, బాలింతలు, పిల్లలు సూచించారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు అభినందించారు. వారితో పాటు డాక్టర్ యశ్వంత్, సుమబిందు, బీజేపి జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, స్థానక సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ గౌరీ,జిల్లా ఒబీసీ మోర్చా కార్యదర్శి గణపతి,ఒబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నాగవరపు పోలిరాజు,త్రినాధరావు, పైడి శంకరరావు, గట్టెం అప్పలరాజు, సోట్టేనా శంకర్, చిరంజీవి, డకర గోవింద, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి సహకరించాలి




**జి.సిగడాం, ఫిబ్రవరి 13(వార్త):** భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీసర్వేకు రైతులు సహకరించాలని గ్రామ సర్వేయర్ ఎస్.కిషోర్ కుమార్ రైతులను కోరారు. శుక్రవారం పెంట గ్రామంలో భూయాజమన్య రైతులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు సమక్షంలో భూ రికార్డు మ్యాపు ద్వారా ఖచ్చితమైన వివరాలను సేకరించారు. భూ రీసర్వేవల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.ఈ రీసర్వే వల్ల ప్రతి ఇంచు భూమి గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వే ద్వారా గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం కాబోతున్నాయనిచెప్పారు. భూములకు పక్కా సరిహద్దులు ఏర్పాటుచేయడం ద్వారా రైతుల మధ్య వివాదాలు తగ్గుతాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినసర్వేకు రైతులు సహకరించాలని కోరారు. వారితో పాటు కూటమి నాయకులు మక్క నారాయణరావు, అదనపు సర్వేరు ప్రమీల, రైతులు అలుగోలు సుధాకర్, కళాధర్, మీసాల సూరిబాబు, అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కుంభ సంక్రమణం పూజలు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):** గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో కుంభ సంక్రమాణం పూజలు అత్యంత ఘనంగా జరి పారు. శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజామున 4గంటల నుండి ప్రత్యేక అబిషేకాలు జరిపించారు.. అమ్మవారికి సిందూర లేపనం అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి శాస్త్రనామార్చనలు జరిపించారు. మద్యాహ్నం ప్రత్యేక హోమాలతో పాటు కుంకుమార్చనలు జరిపిం చారు. ఆలయ ప్రాంగణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరిం చారు. అలాగే మండపల్లి గారపోలమ్మ అమ్మవారి గుడిలో, ముత్యాలమ్మ అమ్మవారిగుడిలో కూడా సంక్రమాణం పూజలు ఘనంగా జరిపారు.



# వంశధారలో చక్రతీర్థ స్నానాలకు బారికేడ్లు

**- భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు - ఏఈ సరోజ**



**జలుమూరు, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీముఖలింగంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 18న జరగనున్న చక్ర తీర్థ స్నానాల కోసం వంశధార నది పరివాహక ప్రాంతంలో భారీ కేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ ఏఈ సరోజ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, నది తీరానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున స్నానాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు తాత్కాలిక కేడ్లు, మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నది పరివాహక ప్రాంతాన్ని శుభ్రపరచడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. రెండు రోజుల్లో పనులను పూర్తి చేసి స్నానాలకు సిద్ధం చేస్తామని ఏఈ సరోజ పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా చక్ర తీర్థ స్నానాలు ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగి ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# అసంపూర్తి ఇళ్లు పూర్తి చేయాలి



**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** ఉగాది నాటికి ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం కింద వివిధ దశలలో ఆగి పోయిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని సోషల్ డెవలప్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు తెలిపారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల మొగిలిపాడు 2 (అంగన్వాడీ కేంద్రం) లో 2019 నుంచి 2024లలో మహిళా సమాఖ్య సంఘ సభ్యులకు తెలిపారు. వివిధ కేటగిరీలవారికి అదనపు సాయం కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. బిసి వారికి రూ.50,000, ఎస్ సి వారికి రూ 50,000, ఎస్ టి వారికి రూ 75,000లు ఆదివాసీ గిరిజనాలకు రూ.100,000. అందించడం జరిగిందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ఇ

ల్లు నిర్మాణాలులలో బిల్లులు పెండింగ్ ఉండవని, ఉగాది నాటికి ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేసి మీ పేదవాడి సొంతేంటికల నిజం చేసుకోవాలని కోరారు.మహిళా సంఘాల సభ్యులు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయని వారి ఇంటి వెళ్లి ఇళ్లు నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి చేయాలని ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ పిలు భవాని,పద్మ,రమాదేవి,70 మంది మహిళా సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13(వార్త):** బూత్ స్థాయి మేనేజ్మెంట్ విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం రూరల్ మండలాల బూత్ స్థాయి మేనేజ్మెంట్ విశ్లేషణ కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థానిక బూత్ కన్వీనర్లను కలిసి అక్కడ అనుకూల పరిస్థితులు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు అందరూ సమన్వయంతో పనిచేయాలని అప్పుడే మనకి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ,అభివృధి పనులను ప్రజలు గమనిస్తున్నారని ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వానికే ఉందని, అయితే వైసీపీ లాంటి అరాచక వాదులు కూడా ఈ రాష్ట్రంలో ఉన్నారని వారితో పోరాటం చేయడం వల్లనే ప్రజలకు మనం మంచి పాలన అందించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీసీ సెల్ అధ్యక్షుడు యవ్వారి మోహనరావు మాస్టర్, శాసుమాన సంతోష్, ఇచ్ఛాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోపింటి పద్మనాభం,ప్రధాన కార్యదర్శి దక్కత కామేష్, ఉపాధ్యక్షులు పెదీన దుర్యోధన,మశాఖపురం సర్పంచ్ ప్రతినిధి ఎ. మాధవరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎస్ సహదేవ రెడ్డి,పీఏసీ మెంబర్ గిన్న బాలరాజు,తెలుగుదేశం పార్టీ నేతలు బి మోహనరావు, ఎస్ ఢిల్లీరావు, జి నరహరి,ఎల్ మురళీ, కాల బాలయ్య, ఆర్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు




## 11సీట్లకు ప్రతిపక్షం హోదా వస్తుందా?

**-వైకాపాను ప్రజలు తిరస్కరించారు**

**-కూటమి ప్రభుత్వం బలంగా ఉంది**

**-టీడీపీ మందస మండల యువత అధ్యక్షుడు ఔగాన ఈశ్వరరావు**



**మందస, ఫిబ్రవరి 13(వార్త):** రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరస్కరించి, 11సీట్లుకే పరిమితం చేశారని తెలుగుదేశం పార్టీ మందస మండల యువత అధ్యక్షుడు ఔగాన ఈశ్వరరావు అన్నారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగ విరుద్దంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 11స్థానాలకు ప్రతిపక్ష హోదా దక్కదని తెలియకపోవడం ఆశ్చర్యకరమన్నారు. 2019ఎలక్షన్ లో తెలుగుదేశం సాధించిన 22సీట్లలో నాలుగు సీట్లు తన వైపు లాకుంటే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఉండదని హేళనగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి నేడు 11సీట్లు పట్టుకొని తనకు ప్రతిపక్ష హోదా కావాలని పోరాడుతుండడం ఒక హాస్యస్పదంగా ఉందన్నారు. ఒకసారి తనకు తానుగా ఆలోచించుకోవాలని ఔగాన ఈశ్వరరావు అన్నారు. 2019లో నీకు అధికారం ఇచ్చారని, నీవు ఒక సైకోలా అలోచించి చంద్రబాబునాయుడు ఉద్దేశించి 22ఎమ్మెల్యేలు ఉన్నారని, నలుగురు, ఐదుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే, నీకు ప్రతిపక్ష హోదా కూడా ఉండదని అసెంబ్లీలో మాట్లాడింది మర్చిపోయావా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా అడుగుతున్న 11రెడ్డి ఇప్పుడు రూల్స్ మరచిపోయారా.. అసెంబ్లీకి వచ్చి మాట్లడే దమ్ము మీకు లేదన్నారు. ఎన్నికల్లో మీకు గెలిపించి ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా చేసింది బూతులు మాట్లాడడానికి కాదని, జగన్ మోహన్ రెడ్డి అలా మాట్లాడారు కాబట్టే ఈరోజు ప్రతిపక్ష హోదా కూడా రాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఎలా మాట్లాడుతున్నారో చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. మీకు కనీసం 15నుంచి 20ఏళ్లలో ప్రతిపక్ష హోదా దక్కుదని జోస్యం చెప్పారు.

## ఆక్రమణలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13 (వార్త) :** నౌపడ గ్రామం ఇందిరా కాలనీలో ప్రభుత్వ భూమి పోలాబంధ చెరువు, స్మశానం, స్మశానం రోడ్డు, జీజే కాలేజీ రోడ్డు, ఆర్ అండ్ బి రోడ్డు లను ఇందిరా కాలనీవాసులు ఆక్రమణ చేశారని, అటువంటి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బి హేమ్సుందర్రావుకు నౌపడ గ్రామానికి చెందిన గాలి మల్లేశ్వర రెడ్డి శుక్రవారం వినతి పత్రం అందించారు. నౌపడ గ్రామం ఇందిరా కాలనీకి చెందిన 21 మంది పోలాబంధ చెరువు గట్టు, పక్కనే ఉన్న స్మశానం, స్మశానానికి వెళ్లే రోడ్డు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు, ఆంజనేయ గుడి ఎదురుగా ఆర్ అండ్ బి రోడ్డు, బొబ్బిలి కాలనీ నుండి ఇందిరా కాలనీ కి వెళ్లే గోలి రోడ్డు, వినాయకుడి మండపం కబ్జాలు చేసి, అటువంటి ఆక్రమణలలో ఇల్లులు, షాపులు పశువుల శాలలు నిర్మించుకున్నారని ఫిర్యాదులో వివరించారు . ప్రభుత్వ స్థలాలు ఆక్రమణదారుల చేతిలో అన్యక్రాంతమవుతున్న చర్యలు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. అలాగే కిలుగు సత్యం అనే వ్యక్తి పక్కా గ్రామ రిజిస్ట్రేషన్ ఉన్న నా సొంత ఆస్తిని ఆక్రమణ చేయాలనే ప్రయత్నం చేస్తూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి పరిరక్షించాలని తహసీల్దారుకు విజ్ఞప్తి చేశారు విజ్ఞప్తి చేశారు.

## వీ ఫర్ నీడ్ ఆర్థిక సాయం

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13(వార్త):** నరసన్నపేట గ్రామానికి చెందిన ఇప్పిలి షణ్ముఖ సాయి తలసేమియా వ్యాధితో బాధ పడుతుండడంతో వి ఫర్ నీడి సంస్థ శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం చెన్నైలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సగాను వి ఫర్ నీడి సంస్థ 15 వేల రూపాయలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, ఇప్పిలి గేదెల శివారెడ్డి,ఇప్పిలి అప్పన్న, సురేష్, మండపాక నాగేశ్వరరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఘనంగా కళాశాల వార్షికోత్సవం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 (వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ శరత్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూండి గోవిందాపురం ప్రిన్సిపాల్ బాడా వెంకట మోహన్ బాలికలు ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి సోంపేట కళాశాల సివిక్స్ అధ్యాపకరాలు రజనీ కుమారి ఇచ్ఛాపురం మండల విద్యాశాఖ అధికారి అప్పారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సూర్యారావు బాలికోన్నత పాఠశాల హెచ్ఎం, కళాశాల ప్రోత్సాహకం చేస్తున్న కాళ్ళ శ్రీనివాసరావు, బాలికల కళాశాల ఎ జి ఎం ఓ సుధాకర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం రంజింపచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## కమనీయం.. ఆ నాదస్వరం..

### -'శ్రీవాసుదేవు'ని సేవలో తరిస్తున్న 'నాదస్వర బృందం'



**మందస, ఫిబ్రవరి 13(వార్త):** మంగళకరం ఆ నాదస్వరం.. వీనులవిందుగా వినిపించే నాదస్వరంగా శ్రీవాసుదేవుని బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడైతే డీజే, డాల్బీ సిస్టంలు వచ్చాయి కానీ, అప్పటిలో ఉత్సవాలకు, వివాహాలకు, శుభకార్యాలకు నాదస్వరాల బృందాలనే ప్రజలకు పిలిచేవారు. ప్రతీ ఏటా మందసలోని శ్రీవాసుదేవుని బ్రహ్మోత్సవాల్లో శ్రీవాసుదేవ నాదస్వరం బృందం స్వామి సేవలో తరిస్తోంది. త్యాగరాజ, అన్నమయ్య, భక్తి సంకీర్తనలతో భక్తులకు ఆకట్టుకుంటోంది. ఆధ్యాత్మికతకు అనుగుణంగా సన్నాయి, డోలు, పక్క వాయిద్యాలతో స్వామి ఉత్సవాల్లో మంగళకరమైన వాయిద్యాలను అందిస్తోంది. శ్రీవాసుదేవ నాదస్వర బృందం చేయి కదిపితే చాలు.. భక్తులు మనస్సు పులకరించిపోతుంది. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మికత వాతావరణం.. శ్రీవాసుదేవ నాద స్వరం'.. మంత్రముగ్ధులను చేసేవి. సాక్షాత్తూ వెంకటేశ్వరుని రూపంలో కనిపించే వాసుదేవుని దర్శన సమయంలో వినిపించే నాదస్వరం భక్తుల మనస్సును ఆధ్యాత్మికతకు గురి చేస్తోంది. డోలుపై ఆల్ ఇండియా హైగ్రేడ్ ఆర్టిస్ట్ యలమంచి తాతరావు, నాదస్వర విద్వాన్ యలమంచి రాము, వారి శిష్యబృందం దేవుని కార్యక్రమాల్లో పాల్గొంటే భక్తులు ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో కూర్చొని మరీ వింటారు. ఈ కళాకారులు ప్రతిభను గుర్తించి, శ్రీవాసుదేవుని సన్నిధిలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాతారావు, రాము మాట్లాడుతూ ప్రతీ ఏటా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, స్వామి సేవలో స్థానం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.

## అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13(వార్త):** నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామంలో అక్రమ నిర్మాణం పై జిల్లా కలెక్టర్కు గ్రామానికి చెందిన బచ్చల. తాతారావు , ఢిల్లీమ్మ ఫిర్యాదు చేశారు. పూర్వం నుంచి రాకపోకలు సాగించే స్థలంను గ్రామానికి చెందిన బచ్చల బ్రహ్మానందం కబ్జా చేశారు. అంతటితో ఆగకుండా ఆక్రమించిన స్థలంలో దౌర్జన్యంగా పునాదులు వేశారు. ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా రాకపోకలు సాగించే దారిలో పునాదులు ఎందుకు వేసావని ప్రశ్నించిన మాపై దాడి చేశారని తెలిపారు. దీనిపై నౌపడ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశామన్నారు. గ్రామ పెద్దలు చెప్పిన ఆక్రమదారుడు బ్రహ్మానందం పట్టించుకోవడంలేదని అన్నారు. రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, దీంతో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశామన్నారు. బుధవారం పునాదులు తొలగించడానికి ప్రయత్నించిన తిరిగి మాపై మరోసారి దాడి చేశారని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించి దారిని చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించాలి




**సారవకోట, ఫిబ్రవరి 13(వార్త):** సారవకోట మండల మహిళా సమాఖ్యలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో స్వయం శక్తి సంఘాల సభ్యులకు ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన కల్పించాలని ఏపీఓ శ్రీనివాస్ బాబా సూచించారు. ఈ సమావేశంలో వీఓఏలతో మాట్లాడిన ఆయన, సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రుణాల చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ఆర్థిక సదుపాయాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. సంఘాల ఆర్థిక నిర్వహణలో పారదర్శకత, క్రమబద్ధత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సభ్యులకు పొదుపు అలవాటు పెంపొందించి, ఆదాయం--ఖర్చుల లెక్కలను సక్రమంగా నిర్వహించేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిసి శ్రీధర్ సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీముఖలింగంలో అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్

### -మహాశివరాత్రి భద్రతా ఏర్పాట్లకు ముందస్తు చర్యలు



**జలుమూరు, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీముఖలింగంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలాకి ఎస్ఐ రంజిత్ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించామని వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం వంటి అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అదనంగా, క్యూ లైన్లలో ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడినా లేదా అనారోగ్యానికి గురైనా వెంటనే సహాయం అందించేందుకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. భక్తుల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.



# వనిత మండలం వంతెనకు సహకరించండి

### -నిర్వాసితులకు బకాయిలు చెల్లిస్తే పనులు పునఃప్రారంభం

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**పోలాకి, ఫిబ్రవరి 13(వార్త):** పోలాకి మండలంలోని వనిత మండలం వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహకారం అందించాలని బగ్గు రమణమూర్తి అసెంబ్లీలో కోరారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే నౌపడ నుంచి కళింగపట్నం వరకు ఉన్న తీరప్రాంత ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అయితే నిర్వాసితులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటికీ పెండింగ్లో ఉన్నందున పనులు నిలిచిపోయాయని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. బకాయిలను తక్షణమే చెల్లిస్తే వంతెన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ కీలక ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.



## జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమిస్తూ నియామక పత్రాన్ని విడుదల చేస్తున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న అలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జాతీయ గౌరవ అధ్యక్షులు పతివాడ గిరీశ్వరరావు, ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులు బలగ మల్లేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మచ్చ బుచ్చిబాబులు, తూర్పుకాపు సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా నూతన కమిటీని ప్రకటించారు,శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా కొబగాపు గౌతమ్, జిల్లా గౌరవఅధ్యక్షులు ముంజేటి పాపారావు, జిల్లా సహాధ్యక్షులుగా రెడ్డి వాసుదేవరావు, జిల్లా కోఆర్డినేటర్ గా యాబాజీ చంద్రశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా రౌతు చిరంజీవిరావు, గుమ్మడి శాంతారావు, రౌతు జగన్నాధరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా కలమట సుప్రియ రమేష్, కిల్లారి గోవిందరావు, రౌతు నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా శైలాడ అన్నయ్యనాయుడు, వంగపల్లి లక్ష్మినారాయణ, లోలుగు సింహాచలం, జిల్లా కార్యదర్శిలుగా మీసాల రామారావు, సింగుపురపు రవికుమార్, గార బాబూరావు, జిల్లా సంయుక్తకార్యదర్శిలుగా గోకర్ల సునీల్, లుకలాపు సతీష్, కరణం నాగరాజు, జిల్లా కోశాధికారిగా తులగాపు ధనుంజయరావును నియమిస్తూ నియామక పత్రాన్ని విడుదల చేశారు, ఈ నేపథ్యంలో ఏఐటీకేఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ తూర్పుకాపుజాతి అభ్యుదయము కోసం రాజకీయపార్టీలకు అతీతంగా పని చెయ్యాలని నూతన జిల్లా కమిటీకి సూచించారు,సంఘం పిలుపునందుకొని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు,

## రాష్ట్ర బడ్జెట్లో ఉద్దానానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### -వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు

**పలాస, ఫిబ్రవరి 13(వార్త):** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన, శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతమైన పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలకు సాగునీరు తోపాటు త్రాగునీరు కొరత ఉందని, వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడం వల్ల, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడడం లేదని, రోజురోజుకు వలసలు పెరిగిపోతున్నాయని, ఈ నేపథ్యంలో వలసలు అరికట్టడానికి రాష్ట్ర బడ్జెట్లో ఉద్దానం ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాదు, ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా నీటి వనరులు అత్యంత కీలకమన్నారు. నీరుంటే పంటలు పండుతాయని, నీరు లేకుండా పరిశ్రమల స్థాపన, వాటి మనుగడ కూడా అసాధ్యమన్నారు. సేవా రంగంలో రోడ్డు వెయ్యాలన్నా, భవనాలు నిర్మించాలన్నా నీరే కీలకమని బమ్మిడి దుర్యోధన రావు విన్నవించారు. ఇంతటి ప్రాధాన్యత గల నీటి వనరుల అభివృద్ధికి ఉద్దానం ప్రాంతం నోచుకోలేదన్నారు. జిల్లాలో వంశధార నది జలాలు ఇచ్ఛాపురం నియోజకవర్గ శివారు ప్రాంతం వరకు వెళ్ళవలసి ఉందని, అయితే సాగునీటి ప్రాజెక్టులు నిధుల కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. వంశధార, ఆఫ్ షోర్, జల వనరుల శాఖ పరిధిలోని ప్రాజెక్టుల కోసం అవసరమైన నిధులు కేటాయించాలని వైయస్సార్సీపి ప్రభుత్వానికి ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తుందని, పాలకులు మాత్రం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, ప్రతి ఎకరాకు నీరు అందిస్తామంటూ పలు సందర్భాలలో హామీలు ఇచ్చినప్పటికీ, బడ్జెట్లో కేటాయింపుల దగ్గరకు వచ్చేసరికి నిరాశే మిగులుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది బడ్జెట్లో ఆఫ్ షోర్ ప్రాజెక్టు పనులు కోసం రూ. 167.68 కోట్లు అవసరమని ప్రతిపాదనలో ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం కేవలం రూ.90.60 కోట్లు కేటాయించినట్లు బడ్జెట్లో చూపించినప్పటికీ,పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని బమ్మిడి దుర్యోధనరావు పేర్కొన్నారు. పలాస నియోజకవర్గం తో పాటు సరిహద్దు ప్రాంతమైన ఇచ్ఛాపురం నియోజక వర్గంలో మహేంద్ర తనయ నదీ జలాలు సద్వినియోగం జరిగితే,అనేక వందలాది ఎకరాలకు సాగునీరు అందించవచ్చునని, కళింగ దళ్, డబారు సింగ్, వరహాలు గడ్డ, బీల బట్టి, దేశి బట్టి,



పైడిగం ప్రాజెక్టు ఆధునికరణ, బహుద నదీ జలాలు సద్వినియోగం తోపాటు మరికొన్ని జల వనరులు సమకూర్చుకోవడానికి ఆధునికరణ పనులు కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ప్రధానంగా ఉద్దానం కిడ్నీ వ్యాధి నియంత్రణలో భాగంగా డాక్టర్ వైయస్సార్ సుజల ధార పేరుతో రూ. 700 కోట్ల రూపాయలు వ్యయముతో హిరమండలం నుంచి ఇచ్ఛాపురం వరకు వంశధార జలాలు ఇంటింటా ప్రజలకు శుద్ధిచేసి సరఫరా చేసే ప్రాజెక్టు పనులు దాదాపు 90 శాతం పనులు గత ప్రభుత్వ హయాంలో పూర్తయినప్పటికీ, కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రజలకు శుద్ధి చేయబడిన జలాలు అందించాలని ఆయన కోరారు. మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు వలసలుపోకుండా, స్థానికంగానే మత్స్య సంపద వేట నిమిత్తం నువ్వల రేవు వద్ద గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మంజూరు చేసిన ఫిషింగ్ హార్బర్ తక్షణం నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని బమ్మిడి దుర్యోధనరావు కోరారు. ముఖ్యంగా ఉద్దాన ప్రాంత ప్రజలకు జీవనాధారమైన జీడి, కొబ్బరి పంటలు మరింత ఉత్పాదక దిశగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక బోర్డు నెలకొల్పాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన లో భాగంగా పలాస జిల్లాను తెరమీదకి తీసుకువచ్చి, ఇక్కడ ప్రజల్లో ఎన్నో ఆశలు కల్పించి, తీరా ప్రభుత్వం హ్యాండ్ ఇచ్చిన సంగతి గుర్తుపెట్టుకుని, త్వరలో పలాస జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## జీడి..మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు

**జి.సిగడాం, ఫిబ్రవరి13(వార్త):** జీడి మామిడి సాగులో సస్యరక్షణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉద్యాన అధికారి అమరేశ్వరీ అన్నారు. శుక్రవారం పున్నాం పంచాయితీ ఎల్లయ్య పేట గ్రామంలో జీడి మామిడి రైతుల శిక్షణ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మామిడి తోటల సస్యరక్షణ చర్యలపై రైతులకు పూర్తి అవగాహన కలిగి ఉండేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రైతులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ముఖ్యంగా రైతులకు మామిడి తోటలలో యాజమాన్య పద్ధతులు పురుగుల,తెగుళ్ల నివారణ గురించి అవగాహన కల్పించారు. రైతులు అడిగిన ప్రతి సందేహానికి సమాధానం తెలియజేశారు. కలుపు నివారణ తొలకరిలో లోతు దుక్కులు, చేసుకోవాలని, పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాలని అక్టోబర్, నవంబర్లో పైపైన దుక్కులు (రోటోవేటర్) చేసుకోవాలని రైతులకు సూచించారు, పూత, పిందే సమయంలో జాగ్రత్తలు పాటించాలని డిసెంబర్, జనవరిలో పూత సమయం కాబట్టి తెల్ల పూత దశలో పురుగుమందుల పిచ్చికారి చేయకూడదు, ప్లానోఫిక్స్ -1ml/4.5lt లేదా NAA 20ppm 1గ్రా/50లీ చేయాలి, పూమొగ్గ విచ్చుకోవడానికి 13-0-4510గ్రా./లీ,పింద పెరిగే దశలో యూరియా 5గ్రా. మరియు 13:0:45 -10 గ్రా.పిచికారీ చేయాలని, వేప నూనె ప్రతి 2 నెలలకు ఒకసారి పిచికారీ చేయాలని ఆమె రైతులకు తెలిపారు. సమావేశంలో సర్పంచ్ సుంకరి అప్పన్న, అదిత్య రాజు, శ్రీను, అగ్రికల్చర్ అసిస్టెంట్ యుగంధర్, ఆయిల్పామ్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.





## రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

### సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జోషుల

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** రీ-సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించి, రైతులకు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రాధాన్యతగా పనిచేయాలని సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జోషుల పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష, ఏడీ జోషుల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో రీ-సర్వే అనంతరం ఎదురవుతున్న క్షేత్రస్థాయి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ.. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్పిఎం, అలాగే విస్తీర్ణంలో ఉన్న వ్యత్యాసాలను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. పొరపాట్లను సవరించడం ద్వారా భూ యజమానులకు భరోసా కల్పించాలని భూ రికార్డులు పక్కాగా ఉంటేనే ప్రభుత్వ పథకాలు రైతులకు సక్రమంగా, త్వరితగతిన అందుతాయని వారు స్పష్టం చేశారు. రీ-సర్వే వల్ల రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, క్షేత్రస్థాయిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని వివరించారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం లెక్కల్లో కచ్చితత్వం పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఆర్.ఎస్.డి.టిలు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, వి.ఆర్.ఓలు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

- * కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- * సీఎస్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జేసీ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13 (వార్త):** త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి ఆయన పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్తో కలిసి జిల్లాలో పరీక్షల సన్నద్ధత, ఇతర అభివృద్ధి పనులపై సీఎస్కు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ, ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లో 'సానుకూల ప్రజా దృక్పథం' పెంపొందించడం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ నిధికి రూ. లక్ష విరాళం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** భరతమాత ముద్దుబిడ్డలైన దేశ రక్షకుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. యోగా గురువు, రామారావు ఉచిత గురుకుల సంస్థ (హైదరాబాద్) సహకారంతో 'సైనిక సంక్షేమ నిధి'కి ప్రకటించిన లక్ష రూపాయల చెక్కును శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ చేతులు మీదగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజకి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలకు, గాయపడిన సైనికుల పిల్లల ఉన్నత చదువులకు ఈ నిధి ఎంతో తోడ్పడుతుందన్నారు. రామారావు సేవలు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది బైరి మురళి పాల్గొన్నారు.

## క్రీడల్లో ఓటమి విజయానికి తొలిమెట్టు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13(వార్త):** క్రీడల్లో ఓటమి విజయానికి తొలిమెట్టు అని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి పేర్కొన్నారు. తండేవలసలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్ర మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించిన "జిల్లా పోలీసు స్పోర్ట్స్ & గేమ్స్ మీట్--2025" శుక్రవారం అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి రేంజ్ ఐజీ గారు ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు 400 మీటర్ల రిలే, 100 మీటర్ల పరుగుపందెం, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్లను ప్రారంభించి ఆసక్తిగా వీక్షించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.మూడు రోజులపాటు జరిగిన ఈ క్రీడా పోటీలలో శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్డివిజన్లు, ఎస్టిఎఫ్, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, జిల్లా పోలీసు కార్యాలయం, హోంగార్డు ఏడు విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ, డీఎస్పీలు వివేకానంద ,షేక్ షహబాజ్ అహ్మద్, శేషాద్రి, సీఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546